
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం 2 ఫిబ్రవరి 2024

## గద్దర్ ఆలోచనలకు...
# అనుగుణంగానే ప్రజాపాలన

- అధికారికంగా గద్దర్ జయంతి
- ధరణి స్థానంలో కొత్త రెవెన్యూ విధానం
- రామచంద్రాపురం లోని తెల్లాపూర్ లో గద్దర్ విగ్రహావిష్కరణ

**– డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క**



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ ఆలోచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క వెల్లడించారు. దివంగత గద్దర్ జయంతిని ఇకనుండి అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు.

వివరాలు 2లో

## కెసిఆర్ ప్రమాణ స్వీకారం

**హాజరైన మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



రామచంద్రపురం మేజర్ న్యూస్ : శాసనసభ సభ్యుడిగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మెన్ భూపాల్ రెడ్డి.వారి తో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

## కబ్జాదారుల నుండి...
# మా ప్లాట్లను రక్షించండి

- ప్లాట్ల యజమానుల ఆవేదన
- భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి
- కబ్జాదారులు, ప్లాట్ల యజమానుల మధ్య తోపులాట



వివరాలు 2లో

# అక్రమ.. మైనింగ్...! వ్యవహారంపై..

ఐదు టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు

**: జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

- కాజిపల్లి క్వారీలో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గడ్డి కొట్టిన క్వారీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి స్థానిక ప్రజలు
- కాజిపల్లి లో మైనింగ్ సర్వేను చేస్తున్న టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు



వివరాలు 2లో

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా
## ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- బడి ఈడు పిల్లలు బడులలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- రాష్ట్ర దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి యువతపై ఉంటుంది.

**: సిపి అనురాధ**



వివరాలు 3లో

## సర్పంచ్‌లకు..
# అత్మీయ సన్మానం

**: ఎంపిపి కొత్త పుష్ప లత కిషన్ రెడ్డి**






వివరాలు 3లో

# గద్దర్ ఆలోచనలకు...
# అనుగుణంగానే ప్రజాపాలన





మొదటిపేజీ తరువాయి...

బుధవారం రాత్రి సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ లో గద్దర్ గళం వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, స్వతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో గద్దర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ విగ్రహాన్ని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రతి ఏడాది ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి ప్రోత్సహించిన వ్యక్తి గద్దర్ అని గుర్తు చేశారు. ఆయన ఆలోచనలను, ఆశయాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గద్దర్ తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెల్లాపూర్ సర్కిల్లో దివంగత గద్దర్ విగ్రహం వద్ద గద్దర్ స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసానిచ్చారు.

## ధరణి స్థానంలో కొత్త రెవెన్యూ విధానం...

అదేవిధంగా ధరణిని తొలగించి ఆ స్థానంలో కొత్త రెవెన్యూ విధానం తీసుకువస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటించారు. దీనిపై చాలా లోతైన ఆలోచన చేయడం జరిగిందని అన్నారు. కానీ గత టీఆర్ఎస్ ప్రభుత్వం తరతరాల నుంచి వస్తున్న భూములను, భూస్వాములకు అప్పజెప్పాలని ధరణి పోర్టల్ ను తీసుకువచ్చారని విమర్శించారు. దీనితో అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అయితే ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న, అది కొద్ది మంది చేతుల్లో రాష్ట్రం బంది అయిందన్నారు. తన స్వేచ్ఛను కోల్పోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వనరులు, సంపద దోపిడీకి గురైందని తెలిపారు.

## గత ప్రభుత్వం గద్దర్ పైన కేసులు ఎత్తివేయలేదు

**– ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

గత ప్రభుత్వం దివంగత గద్దర్ పైన కేసులు ఎత్తివేయలేదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ ఉద్యమ కేసులను కేసీఆర్, కేటీఆర్ ఎత్తి వేసుకున్నారని, కానీ గద్దర్ చనిపోయే వరకు కేసులు అలాగే ఉన్నాయని చెప్పారు. గద్దర్ పైన ఉన్న కేసులను ఎత్తివేయకుండా, అతనిని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. గద్దర్ శరీరంలో ఒక బుల్లెట్ చివరిదాకా ఉందన్నారు. గద్దర్ కు శీలం, కరుణ, జ్ఞానం, ఆచరణ ఈ నాలుగు ఉండేవని గుర్తు చేశారు. అందుకే ఆయన గొప్ప వ్యక్తి అయ్యారని అన్నారు. గద్దర్ గళం విప్పితే శత్రువులు గడగడ వణికి పోయేవారని అన్నారు. గద్దర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, గద్దర్ కుమారుడు సూర్యం, కుమార్తె వెన్నెల, గాదె ఇన్నయ్య, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పి ఆర్ టియు సిద్దిపేట జిల్లా శాఖ డైరీని గురువారం రోజున కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి బెజ్జంకి మండల శాఖ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రజనీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో విద్యాభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.



# కబ్జాదారుల నుండి...
# మా ప్లాట్లను రక్షించండి



మొదటిపేజీ తరువాయి...

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; భూ కబ్జాదారుల నుండి మా ప్లాట్లను రక్షించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్లాట్ల యజమానులు ప్రభుత్వాన్ని కోరారు. పటాన్ చెరు మండలం పాటి గ్రామపంచాయతీ పరిధిలో తమ ప్లాట్లను హైదరాబాద్ కు చెందిన కొందరు కబ్జా చేస్తున్నారని గురువారం సంబంధిత ప్లాట్ ఓనర్లు శ్రీకాంత్ రెడ్డి, రాజు సాగర్, మేరాజ్ ఖాన్, నరేష్, నయోమి, జ్యోతి లు విలేకరులతో వాపోయారు. పాటి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 205, 207 లలో 1983 లో నారాయణరావు లేఔట్ చేసి 140 ప్లాట్లను విక్రయించారని తెలిపారు. ఈ ప్లాట్ల చుట్టూ ఉన్న ప్రహరీ గోడను భూకబ్జాదారులు తొలగించి సెల్లార్ తీద్దామని కిరాయి మనుషులతో పనిచేస్తున్నారని తెలుసుకొని ప్లాట్ల దగ్గరికి వెళ్లి అడ్డుకోగా మధ్య తోపులాట జరిగిందన్నారు. హైదరాబాద్ కు చెందిన హనుమంత్ రెడ్డి అనే వ్యక్తి సురేష్ అనే బిల్డర్ తో మా ప్లాట్లలో అక్రమంగా పనులు చేస్తున్నారని అన్నారు. వెంటనే బీడీఎల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చే లోపే పరారవ్వగా అక్కడ పని చేస్తున్న కొంతమంది కూలీలను అదుపులోకి తీసుకున్నారన్నారు. ఎంతో కష్టపడి ప్లాట్లు కొనుగోలు చేశామని చెప్పారు. గ్రామపంచాయతీ లేఅవుట్, అనుమతులు ఉన్నాయన్నారు. హక్కుదారులైన మా ప్లాట్లను భూముల రేట్లు పెరగడంతో రియల్ ఎస్టేట్ గద్దాలు కబ్జాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, పోలీసులను కోరారు. తమ సమస్యను పరిష్కరించాలని, ప్లాట్ల ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్లాట్ల యజమానులు డిమాండ్ చేశారు.

# అక్రమ.. మైనింగ్ వ్యవహారంపై..

### ఐదు టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు

### : జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

మొదటిపేజీ తరువాయి...

జిన్నారం మేజర్ న్యూస్:క్వారీ యజమానులు నిబంధనలు పాటించకుండా పరిమితులకు లోబడి నిర్దేశించిన లోతుకు మించకుండా, కాలుష్య నియంత్రణ మండలి నియమ నిబంధనాల ప్రకారం మాత్రమే తవ్వకాలు జరుపుకోవాల్సి ఉంది అయితే నిర్దిష్ట కాల పరిమితి ముగిసిపోయిన తర్వాత కూడా అదనంగా మరో కొన్ని సంవత్సరాలు పాటు ఎలాంటి గనుల శాఖ పరమైన అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా కొండలను తవ్వేశారు గనుల శాఖ అనుమతులు పొంది, నిబంధనలకు అతిక్రమించిన ఓ వ్యక్తికి రూ.4.35 కోట్ల రూపాయల జరిమన గనుల శాఖ విధించింది దీనికి తోడు మరో 10 రెట్లు అంటే రూ 43.6 కోట్ల రూపాయలు అపరాధ రుసుము చెల్లించాల్సిందిగా సంబంధిత గనుల శాఖ ఆదేశించింది క్వారీల తవ్వకాలు, క్రషర్ల ఆగడాలు, అక్రమణాలతో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్న అక్రమ మైనింగ్ పై అధికారులు కొరడా చూపించారు.గురువారం జిన్నారం మండలం కాజిపల్లి లొ శనివారం మైనింగ్ సర్వే నిర్వాహనకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి,ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ 5 టీమ్లను నియమించారు.ఈ మేరకు ఐదు బృందాలుగా ఏర్పడి మైనింగ్ సర్వేను సర్వే నంబర్144లొ,గంగోత్రి, పలు క్వారీలలో ప్రారంభించారు. అక్రమ మైనింగ్ క్వారీలను తువ్వడం,క్రషర్ల నిర్వహణ తీరును పరిశీలించి అందుకు బాధ్యులైన వ్యక్తులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న వ్యవహారంపై స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. అటు పర్యావరణానికి రైతులకు, ప్రజలకు ఇబ్బందికి గురి చేస్తున్న మైనింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సర్వే రిపోర్ట్ తయారుచేసి ఉన్నత అధికారులకు నివేదిక అందజేస్తామని బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి మధుసూదన్ రెడ్డి, మైనింగ్ ఆర్ ఐ సైదులు, రెవెన్యూ ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ,సర్వేయర్ వీరభద్రం, పిసిబి అధికారులు రవీందర్, అజయ్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా

# ప్రతి ఒక్కరూ పాటుపడాలి

*మొదటిపేజీ తరువాయి...*

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :ఆపరేషన్ స్మైల్–టీ పూర్తయిన సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ గురువారం రోజున మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్–టీ పోలీస్ అధికారులు సిబ్బంది మరియు జిల్లా , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, , ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో నెల రోజులపాటు రిస్క్యూ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. రిస్క్యూ ఆపరేషన్ లో (85) మంది మగవారు 71 మంది ఆడపిల్లలు 14 మంది, పిల్లలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, నేపాల్, బీహార్, కర్నాటక, ఝార్ఖండ్,రాష్ట్రాలకు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగిందని, బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న యజమానులపై జిల్లాలో 9 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.రిస్క్యూ చేసిన వారిలో కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను మరియు బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందని తెలిపారు. బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై జిల్లాలో 9 కేసులు నమోదు చేయడం జరిగిందని, సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిద్దిపేట డివిజన్ పరిధిలో మగ పిల్లలు/49 మంది, ఆడపిల్లలు 07 మంది బాల కార్మికులు, గజ్వేల్ డివిజన్ పరిధిలో/ మగ పిల్లలు18 మంది, ఆడపిల్లలు 05 మంది బాల కార్మికులు, హుస్నాబాద్ డివిజన్ పరిధిలో మగ పిల్లలు /04 గురు, ఆడపిల్లలు/02 బాల కార్మిక పిల్లల్ని గుర్తించడం జరిగింది అని అన్నారు. ఆపరేషన్ స్మైల్–టీ విజయవంతం చేసిన నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ లా – ఆర్డర్ ఎస్. మల్లారెడ్డి, వివిధ డిపార్ట్మెంట్ అధికారులను సిబ్బందిని ఆమె అభినందించారు. 2023 జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్–ఎటీ లో 60 మంది బాల కార్మికులను రిస్క్యూ చేయడం జరిగిందని, మగ పిల్లలు -48 మంది, ఆడపిల్లలు-12 మంది, బాల కార్మికులతో పని చేయిస్తున్న యజమానులపై 8 కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. సంవత్సరం పొడవునా ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా బాల కార్మికులతో పనిచేయించినట్లు కనబడితే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## సహారా చిట్ ఫండ్ బాధితులకు న్యాయం చేయాలి




కోహెడ మేజర్ న్యూస్:సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో సహారా బాధితుల డిపాజిట్ రూపాయలు గడువు ముగిసిన తర్వాత కూడా గత నాలుగు సంవత్సరాల నుండి డబ్బులు ఇవ్వమని అడుగగా మోసపూరితమైన మాటలు చెబుతూ, కాలయాపన చేస్తూమోసం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వని కారణంగా గురువారం రోజున సహారా ఇండియా ఆఫీస్ ఎదుట ధర్నా చేసినారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో సహారా ఇండియా ఆఫీస్ పై ఫిర్యాదు చేసినారు. ఈ కార్యక్రమంలో సహారా బాధితులు వీరబత్తిని రమేష్, ఎడ్ల యాదగిరి, రేపోజు కనకయ్య, బండి దాబులు, పొన్నాల సంజీవ్, హసిరెడ్డి ధర్మయ్య, వెల్ది మల్లికార్జున్, గడ్డం సంజీవరెడ్డి, బుడిగ బాలరాజు, మొరకేశవులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించిన

# ప్రతి ఒక్కరికి రుణపడి ఉంట

**–సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్.**



సదాశివపేట మేజర్ న్యూస్ : సదాశిపేట మండలంలోని నాగ్సన్పల్లి గ్రామంలో సర్పంచ్ వాడు మెంబర్ల పదవి కాలం ముగియడంతో గ్రామం తరఫున వారికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, తాను తెలియక ఎవరి మనసునైనా ఈ ఐదేళ్లపాటు కాలంలో నొప్పించినట్లయితే మన్నించగలరని, తమ పాలకవర్గంలో ఉన్నటువంటి వార్డ్ మెంబర్లు గ్రామ అభివృద్ధి లో ఎంతగానో తోడ్పడినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లమ్మ, వార్డు మెంబర్లు బిక్షపతి, హరీష్, లావణ్య, మల్లేశం, శివాని, దశరథ్, లక్ష్మి, కోఆప్షన్ మెంబర్లు శంకర్ గౌడ్, సంగమేశ్వర్, ఎంపిటిసి అంతమ్మ రాములు. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఈ చాలన్ల రాయితీ గడువు

## ఫిబ్రవరి 15వరకు పెంపు ఎస్సై వెంకట్ రెడ్డి




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల ఎస్సై వెంకట్ రెడ్డి బుధవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో అన్ని రకాల వాహనాలపై ఉన్న ఈ చాలన్ల పై భారీగా రాయితీని ప్రకటించడం జరిగిందని, ఈ గడువు బుధవారం తో ముగియనుండడంతో ప్రభుత్వం మళ్ళీ ఫిబ్రవరి 15వ తేదీ వరకు గడువు ను పెంచడం జరిగింది కావున తమ బైక్ లపై 80శాతం, తోపుడు బండ్లు,బస్సులపై 90శాతం, ఆటోలు,కార్లు మొదలగువాటిపై 60శాతం, లారీలు, ఇతర భారీ వాహనాలపై 50శాతం రాయితీలను కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ చాలన్ల ను వెంటనే క్లియర్ చేసుకోవాలని వాహనదారులకు ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు.

# సర్పంచ్లకు.. ఆత్మీయ సన్మానం

*మొదటిపేజీ తరువాయి...*

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాకలో స్థానిక ఎంపీడీవో కార్యలయం లో సర్పంచ్ ల పదవికాలం ముగుస్తున్న సందర్భంగా దుబ్బాక మండల సర్పంచులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పి ఎ సి ఎస్ చైర్మన్ షేర్ల కైలాసం,దుబ్బాక మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు సద్ది రాజిరెడ్డి, ఎంపీడీవో మరియు ఇతర అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ లు, సెక్రటరీ లు పాల్గొన్నారు.

## సర్పంచుల సేవలు మరువలేనివి

**: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

దుబ్బాక తెలంగాణ గ్రామీణ అభివృద్ధి లో సర్పంచులు కీలక పాత్ర పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. 5 ఏళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో వారి వీడ్కోలు సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నూతన పంచాయతీ రాజ్ చట్టానికి రూపకల్పన చేసి గ్రామీణాభివృద్ధి కి పెద్ద పీత వేయడం జరిగిందన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లో సర్పంచులు ముందుకు సాగడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ గ్రామాన స్మశాన వాటికలు చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ లు, డంపింగ్ షెడ్, నర్సరీలు, పార్కులు, క్రీడా మైదానాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ అభివృద్ధి లో కీలకపాత్ర పాత్ర పోషించిన సర్పంచుల పాత్ర మరువలేమన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి తో పాటు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గా ఘన విజయం అందించడంలో ప్రత్యేక కృషి చేసిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉన్న వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన గ్రామ పంచాయతీ పాలక వర్గంకు ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలు మరువలేమన్నారు.

## నేటి నుండి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన

**–ఝరాసంగం ప్రత్యేక అధికారులు వీరే**



ఝరాసంగం, మేజర్ న్యూస్: ఫిబ్రవరి రెండవ తేదీ నుండి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలన చేపట్టడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గురువారంతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో ఝరాసంగం మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించి పాలన చేపట్టడానికి ఏర్పాట్లు చేశారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కొక్క ప్రత్యేక అధికారికి రెండు నుండి మూడు గ్రామపంచాయతీలను కేటాయించగా స్థానిక ఎంపీడీవో సుజాత కు మాత్రం నాలుగేసి గ్రామపంచాయతీలను కేటాయిస్తూ ప్రత్యేక అధికారులుగా నియమించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.బోరేగావ్,జీర్లపల్లి,పాలవరం గ్రామపంచాయతీలకు హార్టికల్చర్ అధికారి అశోక్ పాటిల్,ఝరాసంగం, కొల్లూర్ గ్రామపంచాయతీలకు జహీరాబాద్ ఏడీఏ బిక్షపతిని ప్రత్యేక అధికారులుగా నియమించారు. అలాగే వనంపల్లి, బిడకన్నె, మాచ్ నూర్ గ్రామపంచాయతీలకు మండల పంచాయతీ విస్తరణ అధికారి లక్ష్మయ్యను, చిలేపల్లి,చిలేపల్లితండా,పొట్టిపల్లి గ్రామపంచాయతీలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సృజన్ చక్రవర్తిని ప్రత్యేక అధికారులుగా నియమించారు. అదేవిధంగా బర్దీపూర్ కృష్ణాపూర్ గ్రామపంచాయతీలకు ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ షైనేష్, నర్సాపూర్,గంగాపూర్, ఎల్గోయి,మేదపల్లి గ్రామపంచాయతీలకు ఎంపీడీవో కే సుజాత, భోజానాయక్ తండా, కక్కరవాడ,సిద్ధాపూర్ గ్రామపంచాయతీలకు మండల వ్యవసాయ అధికారి వెంకటేశును ప్రత్యేక అధికారులుగా నియమించారు. అలాగే ఏడాకులపల్లి,గుంతమర్పల్లి,జూనేగావ్ గ్రామ పంచాయతీలకు డిప్యూటీ తాసిల్దార్ యాసిన్ ఖాన్ ను, చిలేమామిడి,ఈదులపల్లి,దేవరంపల్లి గ్రామపంచాయతీలకు మండల విద్యాధికారి శ్రీనివాసును, చిలికేపల్లి, గినియార్పల్లి, కుప్పానగర్ గ్రామపంచాయతీలకు తాసిల్దార్ పి. సంజీవరావులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అలాగే బోపాన్ పల్లి, కంబాలపల్లి గ్రామపంచాయతీలకు సిహెచ్ఓ సుదర్శన్ ను,కప్పాడు,తుమ్మనపల్లి గ్రామపంచాయతీలకు వెటర్నరీ డాక్టర్ సునీల్ దత్ ను ప్రత్యేక అధికారులుగా నియమించారు. శుక్రవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా సంబంధిత అధికారులు బాధ్యతలు స్వీకరించరున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ దేవునిపల్లీ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్నఅమెళ్ళ సంగయ్య ఇటీవల మరణించారు వారి భార్య సంగవ్వ కి పార్టీ బీమా 2,00000 లక్షల రూపాయల చెక్కును గురువారం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబానికి అండగా ఉండేటందుకు మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ప్రవేశపెట్టిన బీమా పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబానికి ఎంతగానో ఆసరవుతుందని వారు తెలియజేశారు ఇలాంటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదని వారు తెలిపారు నా పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి నరసింహారెడ్డి సర్పంచ్ భూపాల్ పార్టీ నాయకులు సుధాకర్ నారాయణ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహిళల అభ్యున్నతికి..
# కాంగ్రెస్ పార్టీ కృషి

జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యాక్షురాలుగా తౌడ బోయిన రేణుక నియామకం అయ్యారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో తౌడ బోయిన రేణుక ను జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాధిగా, అనేక ఉద్యమాలలో పాల్గొని ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నందున వారి యొక్క సేవలన గుర్తించి సిద్దిపేట జిల్లా ఉపాధ్యాక్షురాలుగా నియమించడం జరిగిందని అన్నారు. మహిళలకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను ఏమివున్న ఉన్న రేణుక పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని అని ఆమె తెలిపారు. సిద్దిపేట బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షరాలుగా బండి మమతను నియమించడం జరిగిందని చెప్పారు. సిద్దిపేట జిల్లా మహిళా కో ఆర్డినేటర్ గా ఎండి సోని, కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా లీలారెడ్డి, తొగుట మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా కొంపల్లి సంగీతాలను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముద్దము లక్ష్మి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మహిళా సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిండు అంటే అది తప్పకుండా నెరవేరుతుందని అన్నారు. ఆరు గ్యారంటీల పథకం 100 రోజుల్లో అమలు చేస్తారని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిందన్నారు. 10 లక్షల అరోగ్య భీమా కూడా ప్రారంభం అయిందన్నారు. రాబోయే కొద్ది రోజులకు మిగత కార్యక్రమాలు అమలవుతాయని చెప్పారు. గృహాలకు కరెంట్, 500 కే గ్యాస్ సిలెండర్, రైతు భరోసా వంటి వి త్వరలో నెరవేరుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మహిళల అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, దాస అంజయ్య , మార్క సతీష్ గౌడ్, బంక చిరంజీవి, చేవెళ్ల రంగారెడ్డి నాయకురాలు జ్యోతి రెడ్డి, ఏళ్లవ్వ, జీజని బేగం, ఎర్ర స్వప్న, సుమలత, జ్యోతి, చింత లక్ష్మి, లీలారెడ్డి, మోహన్ రెడ్డి, బిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శిక్షలతో కూడిన చట్టం కావాలి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మన దేశంలో మన మీద అంటే మెజార్టీ ప్రజలమైన హిందువుల మీద హిందూ ధర్మం మీద హిందూ దేవుళ్ళ మీద హిందు గుడుల మీద ప్రతి నిమిషం ఎక్కడో ఒక దగ్గర దాడులు జరుగుతున్నాయని, అవమానాలు జరుగుతున్నాయని భారత్ నేషనలిస్ట్ ఫోరం నేతలు కొత్తకొండ రాజు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో వారు గురువారం రోజున మాట్లాడారు. వీటిని ఆపడానికి కఠినమైన శిక్షలతో కూడిన చట్టం కావాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ నెల 3 న జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హిందువులు, హిందుసంఘాలు, కుల సంఘాలు అందరు పాల్గొనాలని కొత్తకొండ రాజు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు. దేశంలో రోజురోజుకు హిందూ ధర్మం మీద పిచ్చి ప్రేలాపనలు పెరిగిపోతున్నాయని హిందువులు మనోభావాల దెబ్బతింటున్నాయని, హిందువులు ఆత్మగౌరవంతో బతకాలని దాని కొరకు ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో జక్కిరెడ్డి నరేందర్ రెడ్డి, చింత దయాకర్, చంద్రారెడ్డి, అడ్వకేట్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

భారతీయ కిషన్ సంఘ్ రాష్ట్ర సంఘటన మంత్రి



కొండపాక మేజర్ న్యూస్ : రైతులు సంఘటితమై పోరాటం చేస్తేనే రైతుల సమస్యలు పరిష్కరించుకోవాచ్చని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర సంఘటన మంత్రి రాము తెలిపారు. గురువారం సిద్దిపేట జిల్లా కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి బందారం గ్రామలలో భారతీయ కిసాన్ సంఘ్ రైతుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుండి 20వ తేదీ వరకు కిసాన్ సంఘం సభ్యత్వం నమోదు చేసుకోవాలని తెలిపారు రైతులు లేనిది ప్రపంచం కూడా లేదని రైతులు పండించిన పంట వల్లే ప్రతి ఒక్కరు జీవనం పొందుతున్నారని అందువల్ల రైతులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని వారు తెలిపారు ప్రభుత్వ కార్యాలయంలో రైతులను హీనంగా చూస్తున్నారని రైతులకు విలువ ఇవ్వని అధికారుల పై చర్యలు తీసుకునే విధంగా పోరాటం చేయాలని సూచించారు రైతుల సమస్యలను పరిష్కారం కొరకు సంఘటితమై పోరాటం చేయాలని రైతులు విద్యుత్ మరియు ఇతర సమస్యలపై మా దృష్టికి తీసుకు వస్తే సకాలంలో వారి పరిష్కార మార్గం పొందవచ్చునీ తెలిపారు. అదేవిధంగా మూడు గ్రామాల్లో ప్రధాన సమస్యలైన తపాస్పల్లి రిజర్వాయర్ ద్వారా కాలువ నీళ్లు అందించుటకు పోరాటం చేస్తామని , ఈ ప్రాంతంలోని రైతులకు గత ఎండాకాలంలో వడగండ్ల ద్వారా రాలిన రైతులకు నష్టపరిహారాన్ని త్వరలోనే అందించుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జస్వంత్ రెడ్డి రెవెన్యూ ప్రముఖ్ గూడ మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బడే కోల్ నరసింహులు ఉపసర్పంచ్ నరసింహారావు గజ్వేల్ రజిత కరుణాకర్ రెడ్డి బాల్రెడ్డి నరసింహారెడ్డి శ్రీనివాసరెడ్డి చంద్రారెడ్డి మల్లారెడ్డి రాజిరెడ్డి రాంరెడ్డి వేణు రాఘవరావు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

ఏఐపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మన్నె కుమార్.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్ యు) రాష్ట్ర అద్యక్షుడు మన్నె కుమార్ సూచన చేశారు.గురువారం రోజున సిద్దిపేటలో జరిగిన ఒక సమావేంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్స్, ఫీజ్ రియంబర్స్మెంట్ ను సకాలంలో వారికి అందజేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేసిందని అవేదన వ్యక్తం చేశారు. చాలా మంది పేద,మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక మధ్యలోనే చదువును ఆపివేశారని అన్నారు. దాదాపుగా గత 3 సంవత్సరాలుగా వారికి రావాల్సిన స్కాలర్ షిప్స్, ఫీజ్ రియంబర్స్మెంట్స్ ను ఇవ్వలేదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంపై వెంటనే స్పందించి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్స్, ఫీజ్ రియంబర్మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐపిఎస్ యు జిల్లా నాయకులు అప్పాల కృష్ణ,వంశీ, సాయి, రాజు దితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపిస్తమని..

## దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెబోయిని అశోక్ గౌడ్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు సభ్యున్ని అధిక మెజారిటీ తో గేలిపిస్తామని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెబోయిని అశోక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగిందని పేద రైతులకు ప్రజలకు మేలు చేసిందని తెలిపారు. ఈ పదిస్నర కాలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణా రాష్ట్రం వస్తే ఉద్యోగాల నియామకాలు జరుగుతాయనిఎంతో ఆశతో ఎదురు చూసిన నిరుద్యోగ యువతకు నిరాశ కలిగించే పని చేసిందని. రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. కల్వకుంట్ల కుటుంబమే ఉద్యోగాలు చేశారని. ఆర్థిక లావదేవీలకు పాల్పడ్డారని రాష్ట్రన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ దేనని అన్నారు. ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీ తో గేలిపిస్తమని నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ సైనికులుగా సమిష్టిగా కలసి పని చేస్తామని అన్నారు. చక్రధర్ గౌడ్ ని కలసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కాంగ్రెస్ పార్టీ అయంలో తెలంగాణా రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో ఎంతో పురోభివృద్ధి చెందుతుందని ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

## రైతాంగానికి మల్లన్నసాగర్ ద్వారా కూడవెల్లి

# వాగులోకి నీటిని వెంటనే విడుదల చేయాలి

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి.
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పది రోజుల క్రితమే వినతి పత్రం అందజేసిన పట్టించుకోని ప్రభుత్వం.
- అక్బరుపేట-భూంపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో రైతుల నిరసనగా ధర్నా:
- కూడవెల్లి వాగులోకి వారంరోజుల్లో నీటిని వదలాలి.
- రైతులతో కలిసి ఎక్కడికక్కడ ధర్నాలు, నిరసన, కార్యక్రమాలు చేపడతాం రైతులు ఆవేదన.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్ : అక్బరుపేట-భూంపల్లి మండల కేంద్రంలో ఈ రోజు కూడవెల్లి వాగువాగులోకి నీటిని విడుదల చేయాలనిఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి పదిరోజుల క్రితం వినతి పత్రాన్ని అందజేసిన పట్టించుకోని ప్రభుత్వంఅని ఆవేదన వెలిబుచ్చారు. పరిసర ప్రాంత రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కక్షపూరితంగానే కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయడంలేదని జిడిపల్లి రవి అన్నారు.మల్లన్నసాగర్ లో 8 టీఎంసీల కాళేశ్వరం జలాలు ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో నీటిని వదలకుండా పంట పొలాలు ఎండిపోతున్న రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది అని జిడిపల్లి రవి అన్నారు.వారం రొజులలోపు నీటిని వదలలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గంటసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్బరుపేట-భూంపల్లి మండల రైతులు,బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి,దుబ్బాక పిఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ బిఆర్ఎస్ నాయకులు టేకులపల్లి మల్లారెడ్డి కృష్ణ,బోయ శ్రీనివాస్ పాపని సురేష్ జిడిపల్లి సురేష్ పాతురి చిన్న శ్రీనివాస్ పంజా జయరాజ్ భాస్కర్ అక్బరుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల కుమార్ భూంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ బొప్పాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కమలాకర్ రావు ఎనగుర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర్ ఉప సర్పంచ్ వంగ నరేష్ వడ్ల ప్రభాకర్ నందాల కిషన్ మద్దికుంటా మహేష్ రాచకొండ రంజిత్ పర్స ప్రవీణ్ పోతారం సురేష్ నాయకులు కార్యకర్తలు రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిది

: ఆరేపల్లి గ్రామ సర్పంచ్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని ఆరే పల్లి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఐదేళ్లు గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించి మీకు సేవ చేసే భాగ్యం కల్పించిన నా ఆరేపల్లి గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు మీరిచ్చిన ఆశీర్వాదంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే దివంగత సోలిపేట రామలింగారెడ్డి నాటి ఎంపీ నేటి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సహకారంతో దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ కడపల రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ బండి శ్రీలేఖ రాజు, ప్రస్తుత చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, పి ఎస్ సి ఎస్ చైర్మన్ షేర్ల కైలాస్, ఎంపీటీసీ రాంరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి నా వంతు కృషి చేయడం జరిగింది. గ్రామానికి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్, బోర్లు, నూతన విద్యుత్ స్తంభాలు లైట్లు, సిసి రోడ్లు, దళిత బంధు పథకం, (కమ్యూనిటీ బిల్డింగ్స్) మున్నూరు కాపు సంఘం, గొల్ల యాదవ సంఘం ,కురుమ సంఘం భవనాల నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీ భవనం, ఓపెన్ జిమ్ ప్రభుత్వ ప్రోత్సాహం ద్వారా గ్రామంలో స్మశాన వాటిక, చెత్త సేకరణ కోసం ,ట్రాక్టర్ ,హరితహారం కోసం ట్యాంకర్, డంప్ షెడ్డు నిర్మాణం ,నర్సరీ ,పార్కు, క్రీడ మైదానం,తదితర అభివృద్ధి కార్యక్రమలు చేశామన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సావాల సందర్భంగా

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

- మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్ట ప్రకారం నేరం..
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..
- రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి..

**: ఎస్ ఐ భువనేశ్వర్ రావు.**




దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/అక్బర్ పేట భూంపల్లి చౌరస్తా వద్ద ప్రజలకు ప్రయనికులకు వాహన దారులకు రోడ్ భద్రత మసో త్సవాల సందర్భంగా మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ రోడ్ నిబంధనలపై గురువారం అవగాహన కల్పించిన అక్బర్ పేట భూంపల్లి ఎస్ ఐ భువనేశ్వర్ రావు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారికి పండ్లు అందజేసి ప్రోత్సహించారు నిబంధనలు పాటించిన ప్రతి ఒక్కరిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రమాదాల నివారణ గురించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు గురించి తెలిపారు, మద్యం సేవించి వాహనాలు మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాల మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో బంగారు

# పతకం రావడం జిల్లాకే గర్వకారణం

: జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ .



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అంతర్జాతీయ స్థాయి లో బంగారు పతాకాన్ని , ఛాంపియన్ షిప్ ను సాధించిన నామ నితన్య సిరి ని అభినందించిన జిల్లా అదనపు కలెక్టరు రమేష్. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని అదనపు కలెక్టరు ఛాంబర్ లో గురువారం రెండవ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన అండర్ 15 కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలో పాల్గొని జిల్లా కి బంగారు పతాకాన్ని, ఛాంపియన్ షిప్ ను సాధించిన నామ నితన్య సిరి నీ అభినందించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టరు రమేష్ మాట్లాడుతూ నితాన్య సిరి జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. నామ నితన్య సిరి యువతకు ఆదర్శం అన్నారు కోచ్ నగేష్ మాల్లురి మాట్లాడుతూ రెండవ అంతర్జాతీయ స్థాయిలో, జరిగిన కరాటే పోటీలు హైదరాబాద్ లోని సరుర్ నగర్ లో ఉన్న, ఇండోర్ స్టేడియం లో జనవరి 28 న జరిగియని, అంత్జాతీయ అండర్ 15 కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలలో 30 దేశాలనుంచి దాదాపు 3000 మంది పాల్గొన్నారని,మన మెదక్ జిల్లా నుంచి మెదక్ పట్టణం లో ఉన్న గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న నామ నితన్య సిరి ,మాస్టర్ నగేష్ మల్లురి ,దినకర్ ల అధ్వర్యంలో శిక్షణ పొంది, పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచినదన్నారు.




అంతర్జాతీయ స్థాయిలో అండర్ 15 కరాటే బ్లాక్ బెల్ట్ లో బంగారు పథకం , ఛాంపియన్ షిప్ రావడం సంతోషం గా ఉందనీ తల్లి తండ్రులు పద్మ, శ్రీనివాస్ లు సంతోషం వ్యక్తం చేశారు .

ఈ కార్యక్రమం లో డి డబ్ల్యు ఓ అధికారి బ్రహ్మాజీ, పద్మ లత, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.


# కోహెడ సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సత్కరించిన

## : సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పేర్యాల నవ్య దేవేందర్ రావు



కోహెడ మేజర్ న్యూస్: మండలానికి చెందిన 27 గ్రామాల సర్పంచులను కోహెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు పేర్యాల నవ్యదేవేందర్ రావు ఘనంగా సన్మానించారు. కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన సర్పంచుల ఫోరం ఆత్మీయ సమ్మేళనంలో మండలంలోని 27 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచులందరికీ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. గ్రామాల అభివృద్ధిలో రాజీ పడక అంకిత భావంతో పనిచేసిన సర్పంచులను, గ్రామాలలో సర్పంచులకు సహకరించిన కార్యదర్శులకు గ్రామ పంచాయతీల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, ఓరుగంటి అశోక రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, మెట్టు రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కనకయ్య, బులుమల్ల చంద్రయ్య, నాగు మల్లయ్య, రాజు,గాజుల రమేష్,రవీందర్,రవీందర్ గౌడ్, వెల్దండి సతీష్,నోముల పద్మ, ముంజ మంజుల, లోనే సుజాత,పాము నాగేశ్వరి,తూటి భాగ్యలక్ష్మి, కోహెడ చంద్రకళ, కర్ర జయశ్రీ,పిల్లి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



మిరుదొడ్డి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఉమ్మడి మిరుదొడ్డి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో గురువారం రోజున మదనానంద సరస్వతీ స్వామి ఆశ్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ పాల్గొని ప్రసంగించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. సంస్కారాన్ని అలవర్చుకొని త్యాగం సేవానిరతితో సమాజ సేవ చేయాలన్నారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం, ఝాన్సీ లక్ష్మీబాయి రాణి రుద్రమదేవి లాంటి ఆదర్శ పురుషుల అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. వివిధ విషయాల నిపుణులతో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం 410 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాసు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివిధ విషయాల నిపుణ ఉపాధ్యాయులు, సమరసత వేదిక జిల్లా కన్వీనర్ మాలే రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ అరవింద్, డాక్టర్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# సంస్కారవంతమైన విద్యనందించాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులకు సంస్కారవంతమైన విద్యనందించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక సంసార్ విద్యాలయంలో నిర్వహించిన లార్క్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువులో పోటీపడాలని, ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకొనిరావా లన్నారు.

అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, ఎంపిటిసిలు వీణసుభాష్ గౌడ్, స్వప్నరాజేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షుడు రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, కాంప్లెక్స్ సెక్రటరీ రామచంద్రాచారి, విజయ్కుమార్, కరెస్పాండెంట్ సీతారామారావు, వీరప్ప, రాజశేఖర్రెడ్డి తదితరులున్నారు.

# వాహన దారులకు అవగాహన

## కల్పించిన : రూరల్ సీఐ శ్రీనివాస్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాలలో బాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం రోజున వాహనదారులకు రూరల్ సీఐ శ్రీనివాస్ ప్రజలకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం వాహనదారులకు, ప్రజలకు చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు గురించి తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ కిరణ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు



బెజ్జంకి,సూర్యన్యూస్: సర్పంచుల పదవికాలం ముగియడంతో మండలంలో అయా గ్రామాలకు నియమాకమైన ప్రత్యేకాధికారులు.. బెజ్జంకి,కల్లెపల్లి,తోటపల్లి(దమ్మని రాము,ఎంపీడీఓ), దాచారం, బేగంపేట, రేగులపల్లి (విష్ణు వర్ధన్ ఎంపీఓ), గుండారం,వడ్లూర్,గుగ్గిల్ల(ఎర్రోల్ల శ్యామ్, తహసిల్దార్), గాగిల్లపూర్,లక్ష్మీపూర్(సమ్మయ్య,ఏఈ పీఆర్),చీలాపూర్,గూడెం(కిషోర్ కుమార్, ఏఈ ఇరిగేషన్), దేవక్కపల్లి, వీరాపూర్(సంతోష్ , ఏఓ వ్యవసాయం),చీలాపూర్ పల్లి,పెరుకబండ (అభిషేక్,ఏఈ మిషన్ భగీరథ),ముత్తన్నపేట,పోతారం(డీ.రేణుకా,ఏఈ మిషన్ భగీరథ),తిమ్మాయిపల్లి,బెజ్జంకి క్రాసింగ్ (అంజయ్య,సూపరింటెండెంట్,ఎంపీడీఓ),తలారివాని పల్లి,నర్సింహుల పల్లి(నాగారాణి,ఐసీడీఎస్ సూపర్ వైజర్)లు ప్రత్యేకాధికారులుగా నియమాకమైయ్యారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో దమ్మని రాము ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

## గుంతల రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు : కార్పొరేటర్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృఎద్ధి పనులు చేపట్టాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు.డివిజన్ పరిధిలోజడ్పీ రోడ్డు నుండి ఇంద్రప్రసాద్ కాలనీ దారిలో రోడ్డు గుంతల మయం కావడంతో 10 లక్షల రూపాయలతో పునరుద్ధరణ చేపడుతున్నట్లు తెలిపారు.ఏ ఈ హేము నాయక్ తో కలిసి గురువారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లే వాహనదారులు గుంతల మాయమైన రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీవాసుల కోరిక మేరకు రోడ్డు మరమ్మతులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేయించి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,మమత మల్లేష్ గౌడ్, గోపీరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్ నాయక్, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ టీకాకు కేంద్ర బడ్జెట్ ప్రోత్సాహం

### - అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో గర్భాశయ క్యాన్సర్ టీకా ఆవశ్యకతను గుర్తించడం అభినందించదగ్గ విషయమని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు.గ్ర్భాశయ క్యాన్సర్ అనేది మహిళలకు తీవ్రమైన సమస్య అన్నారు. ఇది అధిక మరణాలకు, వ్యాధులకు దారితీస్తుందన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణలో ఈ చర్య పురోగతిని సూచిస్తుందన్నారు. తల్లి ఆరోగ్యానికి సమాన ప్రాముఖ్యత ఉందన్నారు. దానిని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. గర్భాశయ క్యాన్సర్కు వ్యతిరేకంగా 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు టీకాలు వేయడాన్ని బడ్జెట్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా బాలికలకు సకాలంలో టీకాలు వేయడానికి, గర్భాశయ క్యాన్సర్ను నివారించడానికి ప్రేరేపిస్తుందని చెప్పారు. మావంతుగా స్త్రీ శ్రేయస్సును దృఎష్టిలో పెట్టుకొని వివిధ కార్యక్రమాల ద్వారా గర్భాశయ క్యాన్సర్ టీకాపై అవగాహన పెంచడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్లో తప్పనిసరిగా బూస్ట్ ఉంటుందన్నారు. గ్తంలో అవగాహన లేకపోవడంతో టీకాలు వేసుకోలేదన్నారు. గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో ఆరోగ్య రంగంలో 12.59 శాతం పెరుగుదల ఉందన్నారు.

## మేడ్చల్లో నువోకో విస్టాస్ కట్టింగ్ -ఎడ్జ్ రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశములోని అయిదవ-అతిపెద్ద సిమెంట్ గ్రూప్, నువోకో విస్టాస్ కార్ప్. లి. ఎప్పుడు సందడిగా ఉండే హైదరాబాదు నగరములో తన 5వ రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ప్రారంభముతో నాణ్యత , సమర్థతకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ మరొక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ కొత్త ప్లాంట్ 5వ ప్రాంతములో ఉంది. మేడ్చల్ లో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది నిర్మాణ వస్తువుల కొరకు పెరుగుతున్న ఆ ప్రాంతము యొక్క అవసరాలను నెరవేర్చుటకు నువోకో సామర్థ్యాన్ని విస్తరిస్తుంది.మేడ్చల్ ప్లాంట్ స్థాపన ద్వారా, ఈ కంపెనీ మార్కెట్లో తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటుంది. ఇది 35 కిమీల లోపల ఉన్న మియాపూర్, జీడిమెట్లలో 40 నుండి 60 కిమీల దూరములో ఉప్పల్ పటాన్చెరువులో ఉన్న తన ప్రస్తుత సదుపాయాలకు మరొక చేరిక. పారిశ్రామిక, వాణిజ్య, నివాస స్థలాలకు దగ్గరగా ఉన్న మేడ్చల్ అభివృఎద్ధికి ఎక్కువ అవకాశాన్ని అందిస్తుంది. ప్లాంట్ యొక్క వ్యూహాత్మక స్థానము త్వరిత మార్కెట్ ప్రాప్యతను నిర్ధారిస్తుంది. తద్వారా ట్రాఫిక్ అవాంతరాలను తగ్గిస్తుంది. కార్యాచరణ సమర్ధతకు నువోకో యొక్క నిబద్ధతను నెరవేరుస్తుంది.వినియోగదారుల యొక్క ఆవశ్యకతలను పూర్తి చేయుటకు ఈ స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ప్లాంట్ పూర్తిగా అమర్చబడింది. దీని వలన ఇది ఈ ప్రాంతములోని వివిధ అభివృఎద్ధి ప్రాజెక్ట కొరకు ఉత్తమ-నాణ్యత కలిగిన కాంక్రీట్ పరిష్కారాలను అందిస్తుంది. ఈ ప్లాంట్ మేడ్చల్, కల్లకల్, శామీర్పేట్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, దూలపల్లి, కాండ్లకోయ వంటి 10-15 కిమీ వ్యాసార్థములో అనేక ప్రాంతాల అవసరాలను పూర్తి చేస్తుంది.అత్యధిక నాణ్యత, పర్యావరణ ప్రమాణాలకు నువోకో కట్టుబడి ఉంటుంది. నూతన ఆవిష్కరణ, సుస్థిరత, వినియోగదారు సంతృఎప్తిపై దృఎష్టి కేంద్రీకరిస్తుంది. భారతదేశములోని నిర్మాణ పరిశ్రమ పెరుగుదల, అభివృఎద్ధికి దోహదపడే నిబద్ధతకు కంపెనీ కట్టుబడి ఉంటుంది.

# స్వర విహారం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వర విహారం సంస్థ 10వ కార్యక్రమాన్ని త్యాగరాయ గానసభ లో నిర్వహించారు.నట భూషణ్ శోభన్ బాబు నటించిన సినిమాల నుండి గాయనీ గాయకులు పాటలను ఆలపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా వంశీ రామ రాజు విచ్చేసారు.ఈ సందర్భంగా శ్రీ వంశీ రామరాజు మాట్లాడుతూ తన సంస్థ ప్రారంభోత్సవం శ్రీ శోభన్ బాబు ప్రారంభించారని వారి ప్రతి కార్యక్రమం ఆనాటి నుండి ఈ రోజు సైతం విజయవంతమైన ఎన్నెన్నో కార్యక్రమాలకు శోభన్ బాబు స్ఫూర్తి అన్నారు. స్వర విహారం సంస్థ అధ్యక్షులు రామ్ ద్రోణంరాజు ను అభినందిస్తూ అభిరుచిగల కార్యక్రమాలు చేస్తూ ఈరోజు తన అభిమాన నటులు శోభన్ బాబు గారి హిట్స్ తో షుమారు నాలుగు గంటలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు అని చెబుతూ తనకెంతో ఇష్టమైన శోభన్ బాబు/ జమున పేరు మీద నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు తాను ముందుంటానని ఇలాంటివి మరిన్ని జరపాలని కోరారు.ఈ నాటి ఈ కార్యక్రమం లో సౌభ్యాగ లక్ష్మి/జ్ఞానవల్లి వ్యాఖ్యానం తో రక్తి కట్టించారు మరి కొందరు ఔత్సాహికులు గాయనీ గాయకులు ఈ కార్యక్రమంలో శోభన్ బాబు పాటలతో అలరించారు.

## శివాజీ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయుడి గా మన దేశం కోసం, ధర్మం కోసం పోరాడిన శివాజీ మహారాజ్ అభిమాని. గత సంవత్సరం కాలంగా చత్రపతి శివాజీ మహారాజ్ అనే ఫౌండేషన్ ని స్థాపించిన హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త చంద్రశేఖర్ దశరథరావ్ చవాన్. సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మన దేశం కోసం మన ప్రజల కోసం మన ధర్మం కోసం ఆయన త్యాగాలను ఆయన గొప్పతనాన్ని ప్రతి ఒక్క భారతీయునికి తెలియాలనే ప్రయత్నం భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంట్తో పాటు అన్ని రాష్ట్ర సచివాలయాల్లో చత్రపతి శివాజీ మహరాజ్ ఫోటోను ప్రదర్శించాలి జాతీయ గీతం మాదిరిగానే, పాఠశాలలు, అసెంబ్లీలు, పార్లమెంట్ మరియు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమయంలో శివాజీ మహరాజ్కు అంకితం చేసిన శ్లోకాన్ని తప్పనిసరిగా పాడాలి. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరై దేశం కోసం చేసిన త్యాగాలను గౌరవించాలి.శివాజీ కోటలను వాటి చారిత్రక ప్రాముఖ్యత మరియు సాంస్కృఎతిక గౌరవం కోసం పునరుద్ధరించాలి. మరియు సంరక్షించాలి, వాటిని పునర్నిర్మించాలి. ప్రభుత్వం అన్ని శివాజీ కోటలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించాలి. శివాజీ మహారాజ్ విగ్రహాలు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెట్టాలి. దేశ్వ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఎటువంటి పరిమితులు లేకుండా అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 19వ తేదీని హైందవి స్వరాజ్య అభియాన్ దివస్ మరియు జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## హైదరాబాద్ చాప్టర్ చైర్పర్సన్గా హిమ విద్యా సనగవరపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా – హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్పర్సన్గా సీఎంఏ హిమ విద్యా సనగవరపు ఎన్నికయ్యారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ సీఎంఏ భవన్లో మంగళవారం ఈ ఎన్నిక నిర్వహించారు. ఆమెకు పేరోల్తో సహా ఫైనాన్షియల్ అకౌంటింగ్, కాస్టింగ్, టాక్సేషన్ పై రెండు దశాబ్దాల అనుభవం ఉంది. వివిధ సంస్థలు స్వతంత్రంగా నిర్వహించే అంతర్గత ఆడిట్లు, హెచ్ఆర్ ఆడిట్లలో నైపుణ్యం కలదు. గత పదేళ్లుగా ప్రాక్టీస్ కాస్ట్ అకౌంటెంట్గా ఉన్నారు. ఎన్జీవోలలో చురుకుగా పాల్గొంటున్నారు.ఇతర ఆఫీస్ బేరర్లుగా వైస్ చైర్పర్సన్గా సీఎంఏ లావణ్య కందూరి, కార్యదర్శిగా సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, కోశాధికారిగా సీఎంఏ డీ వెంకట రామ్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సీఎంఏ సీఎస్ కీర్తి అగర్వాల్, సీఎంఏ ఎన్ గణేష్, సీఎంఏ ముసునూరి బాల కృఎష్ణ, సీఎంఏ ఎల్ ఎన్ శృఎతి కనిగల్పుల, సీఎంఏ ఈవీ ఉషా రాణి ఎన్నికయ్యారు. సీఎంఏ అనగా కాస్ట్ మేనేజ్మెంట్ అకౌంటెంట్.

## బస్టాప్ ను వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలి

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01) : ఆరుట్ల గ్రామ కూడలి వద్ద ఉన్న బస్టాప్ను ప్రజల సౌకర్యార్థం వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలని కోరుతూ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్రెడ్డి గురువారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వద్ద ఉన్న బస్టాప్కు పక్కనే బ్యాంకు ఉండడం వలన బ్యాంకుకు వచ్చే ప్రజల ద్విచక్ర వాహనాలు, కార్లు పార్క్ చేయడంతో బస్ డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారు.

## సాహితీవేత్త గోవిందరాజు రామకృష్ణారావు కన్నుమూత



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రముఖ రచయిత, నాటక కర్త, అనువాదకులు గోవిందరాజు రామకృఎష్ణారావు గురువారం హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. కృఎష్ణాజిల్లా కాజా లో 1929 సంవత్సరంలో జన్మించిన రామకృఎష్ణారావు 1950 సంవత్సరంలో మద్రాస్ లో అనువాదకునిగా ఔద్యోగిక జీవితం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అధికార భాషా సంఘం కార్యదర్శిగా, అనువాద శాఖ సంచాలకునిగా సేవలందించారు. 1981 సంవత్సరంలో మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పదవీ స్వీకారం చేసింది మొదలు సినారే సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృఎతిక మండలి అధ్యక్షులుగా, రాజ్యసభ సభ్యులుగా, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా ఏ హోదాలో సేవలు అందించినా గోవిందరాజు రామకృఎష్ణారావు ప్రత్యేక అధికారిగా సినారె వెంట ఉన్నారు. కథలు, నవలలు, నాటకాలు, బాలసాహిత్య రచనలు, అనువాద రచనలు వెలువరించారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సతీమణి ఈమధ్యనే మరణించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు అంబర్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుమారుడు రామారావు తెలిపారు.గోవిందరాజు రామకృఎష్ణారావు మరణం పట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య ప్రగాఢ సంతాపం తెలిపారు. డా. సి.నారాయణరెడ్డి పరిషత్ అధ్యక్షులుగా సేవలందించిన కాలంలో రామకృఎష్ణారావు కార్యక్రమ సలహాదారుగా చేసిన కృఎషి ఎన్న దగిందని అన్నారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి కుటుంబం కూడా సంతాపం తెలిపింది.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా :బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం అభివృఎద్ధికి నిరంతరం కృఎషి చేస్తారని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో సమస్యలపై రాత పూర్వకంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్పందిస్తూ సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, తిరుపతయ్య, పుట్టపక రాము, రాము తదితరులు పాల్గొన్నారు.

## నీకోమాక్ పరిశ్రమలో...
# కార్మిక చట్టాలు అమలు కావడం లేదు

### డిసిఎల్‌కు సిఐటీయు ఫిర్యాదు చేసిన కే.రాజయ్య

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారంలోని నీకోమాక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని డిసిఎల్ రవీందర్ రెడ్డి కి గురువారం ఫిర్యాదు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలన్నీ తప్పకుండా అమలు అయ్యేటట్లు చూడాలని, చట్టాల అమలు కావడం లేదు పరిశ్రమ యజమాని పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ పరిశ్రమలో గత పది సంవత్సరాలు నుంచి పనిచేస్తున్నప్పటికీ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని అన్నారు, కార్మికులను ఉత్పత్తిలో నేరుగా వాడుకోవడం కార్మిక చట్టాల ప్రకారం తప్పు అని అన్నారు, ఉత్పత్తిలో నేరుగా పనిచేయుచున్నప్పుడు పర్మినెంట్ ఎందుకు చేయడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు, అలాగే ఈ పరిశ్రమలో వలస కార్మికుల చట్టాన్ని మొత్తం తుంగలో తొక్కుతున్నారని అన్నారు, ఈ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన అన్నారు, అలాగే కనీస వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదని అన్నారు. స్కిల్ వర్క్ పేమెంట్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు, కార్మికులందరికీ ఈఎస్ఐ .పీఎఫ్, సెలవులు, యూనిఫామ్, క్యాంటీను, బూట్లు ఓటి డబ్బులు తదితర సౌకర్యాలు అమలు చేయాలని అన్నారు. కార్మికులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# నిశ్శబ్ద విప్లవంతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించారు



సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్ : టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు తుల్జా రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ఎన్నికైన సందర్భంగా సంగారెడ్డి లోని జడ్పీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవంతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సంగారెడ్డి లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు సన్మాన సమావేశం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని రకాల వ నెలలను దోచుకుందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తుల్జా రెడ్డి, కార్యదర్శి సాయిలు సంగారెడ్డి ఫోరం ఫర్ బెటర్ శ్రీధర్ మహేంద్ర కుల సంఘాల నాయకులు టీజేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల మాంసా విక్రయాలపై చర్యలు చేపట్టాలి



బెజ్జంకి,సూర్యన్యూస్: అనుమతుల్లేకుండా మూగ పశువులను వధి స్తూ వాటి మాంసాన్ని విక్రయిస్తున్న వారిపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద గురువారం హిందు ధర్మ రక్షణ సమితి సభ్యులు అందోళన చేశారు.సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తే ధర్మ రక్షణ సమితి అధ్వర్యంలో అందోళన ఉదృతం చేస్తామని సభ్యులు హెచ్చరించారు.దొనే అశోక్,అడుకని వీరేశం,ప్రవీణ్,సందీప్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు స్థలాలను పరిశీలించిన

## : సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి




మునిపల్లి : మండల పరిధిలోని లింగంపల్లి, కంకోల్ గ్రామాల్లోని ప్రభుత్వ భూములను సంగారెడ్డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి పరిశీలించారు. అలాగే లింగంపల్లి గురుకుల పాఠశాల సంబంధించిన స్థలంలో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లను కూల్చి వేయించారు. అనంతరం కంకల్ గ్రామ శివారులో గల వొక్సాన్ యూనివర్సిటీలోని 234, 236 గల సర్వే నంబర్లో ఉన్న 8ఎకరాల 05 ఐదు గుంటల సీలింగ్ భూమిని పరిశీలించారు. అంతకు ముందు మండల కేంద్రమైన మునిపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి.. ఎన్ని ఎకరాలు ఉన్నాయి.. ఎక్కడైనా ఆక్రమణకు గురయ్యాయా.. అని వివరాలను ఎమ్మార్వో తెన్ మొళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, స్థలాలు కబ్జాలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు, స్థలాలు ఆక్రమణకు గురైతే వాటిని గుర్తించి సదరు వ్యక్తులపై చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ తెన్మొళి, డిప్యూటీ ఎమ్మార్వో కృపానందం, సర్వేయర్ వెంకటర్లు, ఆర్ఐ రవీందర్, మాజీ జడ్పీటీసీ అసద్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ తదితరులు ఉన్నారు.

# నేడే కూడా వెళ్లి వాగులోకి నీటిని విడుదల చేయబడును..

### : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: కూడ వెళ్లి వాగు పరిసర ప్రాంత రైతుల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ గారిని కలిసిన నీటి సమస్య తీవ్రతను వివరించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మంత్రి వెంటనే ఎస్ ఈ తో ఫోన్లో మాట్లాడారు.నేడే ఉదయం 11 గంటలకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ తూకుంట నర్సారెడ్డి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో కొండ పోచమ్మ సాగర్ ద్వారా కొడకండ్ల వద్ద కూడ వెళ్లి వాగులోకి నీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బుదవారం స్వయంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ కు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఫోన్లో మాట్లాడిన మూడు నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారం నేడే నీటిని విడుదల చేస్తున్నామని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ గతంలో కూడా వెళ్లి వాగులోకి మార్చిలో నీటిని విడుదల చేసిందని ఇప్పుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కూడా వెళ్లి వాగు పైన చెక్ డ్యాములు కట్టించిన చరిత్ర స్వర్గీయ ముత్యం రెడ్డి గారిదని తెలియజేశారు. నేడే నీటి విడుదల చేయడం జరుగుతుంది తెలియజేశారు.

# అంత్యక్రియలకు ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆర్థిక సాయం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రానికి చెందిన కంది పోచయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎంపీపీ రవీందర్ గౌడ్ బాధిత కుటుంబానికి అండగా నిలిచి అంత్యక్రియల నిమిత్తం 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు యాదగిరి, ప్రవీణ్, మల్లేష్ యాదవ్, ఎల్లయ్య, పాపయ్య, రాములు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్‌గా జానకిరామ్ రెడ్డి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి జానకిరామ్ రెడ్డి గురువారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధ ను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి టాస్క్ ఫోర్స్ కీలకంగా పాత్ర పోషించాలని సూచించారు.